01ATP10F_01ATP10F.qxd 10-01-2024 PM 11:17 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 11 జనవరి 2024 పేజీలు : 04

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమంటే

ఎస్మా ప్రయోగిస్తారా..

- అంగన్‌వాడీ అక్క చెల్లెమ్మలపై ఎందుకు నీకు అంత కోపం
- మీరిచ్చిన హామీలే కదా అడుగుతున్నారు
- జగన్‌ప్రభుత్వంపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- రామగిరిలో అంగన్‌వాడీల సమ్మెకు సునీత మద్దతు

అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, జనవరి 10 ప్రభాతవార్త

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్తే.. వారిపై ఎస్మాప్రయోగిస్తారా అంటూ మాజీ మ ంత్రి పరిటాల సునీత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా రామగిరిలో దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు ఆమె మద్దతు తెలిపారు. దీక్షా శిభిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రభుత్వంపై ఎస్మా నోటీసులు ఇ వ్వడంపై అంగన్‌వాడీలతో చర్చించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు పాదయాత్రలో పక్క రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా అంగన్‌వాడీలకు వేతనం ఇస్తామని చెప్పిన జగన్ ఆ మాట తప్పడమే కాకుండా.. ఇచ్చిన హామీ గురించి అడుగుతుంటే వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. అక్క చెల్లెమ్మలకు అండగా ఉన్నానని చెప్పే జగన్.. ఇప్పుడు అంగన్‌వాడీ అక్క చెల్లెమ్మలను రోడ్డున పడేశారన్నారు. నెల రోజులుగా సమ్మె చేస్తూ రోడ్లపై ఉంటే వారిని పట్టించుకోకుండా ఎస్మాప్రయోగిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో 9,294 మంది అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారని, అంటే వారు విధుల్లో చేరకపోతే తొలగిస్తారా అంటూ ప్రశ్నించారు. అదే జరిగితే నీ ప్రభుత్వం ఎక్కడ ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, వేతనం, ఇతర న్యాయమైన వాటి కోసం పోరాడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి హామీలు నెరవేర్చాలని సూచించారు.



మాజీ మంత్రి పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో అభ్యర్థులు, దీపిక, శాంత

- హిందూపురం, కుప్పంలో వైసిపి గెలవబోతోంది
- ఏపిలో కాంగ్రెస్ ఎక్కడుంది
- ఇక్బాల్ హిందూపురంకు సంబంధించిన ఆయన కాదు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఇక్కడ ఎన్నికలను నేనే పర్యవేక్షిస్తా

హిందూపురం, జనవరి 10 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే, ఎంపి స్థానాలతో పాటు కుప్పంలో కూడా వైసిపి తొలిసారి గెలిచి బోణీ కొట్టనుందని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి, ఆ పార్టీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం నియోజకవర్గంలో 6 రోజుల పంచాయతీ సమీక్షల పర్యటనలో భాగంగా మూడవరోజు లేపాక్షి మండలం మానెంపల్లిలో బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురం ఎమ్మెలే ్య అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు. మానాయకుడు జగన్‌మోహన ్‌రెడ్డి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి తొలిసారి ఇద్దరు బిసి మహిళలను ఇక్కడ బరిలోకి దించి తద్వారా మహిళలకు పెద్దపీట వేశారన్నారు. వీరి గెలుపుకోసం తాను పర్యటిస్తూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు వుంటే తెలుసుకుంటూ వీలైతే ఎన్నికలలోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అలాకానిది ఎన్నికల తరువాత పూర్తి చేస్తామన్నారు. ఏపిలో పేదలందరికి లబ్ది, సమన్యాయం జరుగుతోందన్నారు. హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చంద్రబాబు బంధువు కనుక ఏదో అభివృద్ధి చేస్తాడని చెప్పి నమ్మి రెండుమార్లు ప్రజలు గెలిపిస్తే వారికి నిరాశే మిగిలిందన్నారు. మానెంపల్లి గ్రామంలో కూడా 18.90 కోట్లతో సంక్షేమపాలన లబ్ది చేకూర్చామన్నారు. హిందూపురంలో 6 రోజులపాటు మూడుమండలాల పంచాయతీల్లో తిరుగుతున్నానని రెండవ విడత మున్సిపాలిటీలో పర్యట ిస్తానన్నారు. ఎన్నికల హామీల్లో 99.5 శాతం పూర్తి చేసిన మేము ధైర్యంగా ప్రజలవద్దకువెళ్లి ఓట్లు అడుగుతామని టిడిపికి ఆ పరిస్థితి లేదన్నారు. కుప్పం, హిందూపురం స్థానాల్లో గెలుపు కోసం ప్రత్యేక ప్లాన్ ఏమిలేదన్నారు. అన్ని స్థానాలు మాదిరిగే ఇక్కడ కూడా పనిచేస్తున్నామన్నారు. కుప్పంలో సర్వే ప్రకారంలో వైసిపి గెలవబోతోందని చెప్పారు. అందుకే చంద్రబాబు రెండవ చోట పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అదే జరిగితే అతను ఓటమిని ఒప్పుకున్నట్లేనన్నారు. ప్రస్తుతం వైసిపి టికెట్ల కెటాయింపులో గందరగోళం పరిస్థితులపై స్పందించిన మంత్రి అధికారపార్టీకి ఆ డిమాండ్ మామూలేనన్నారు. చంద్రబాబును తాను మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నానని..ఎందుకు మీరు అభ్యర్థులను ప్రకటించలేదు మీ అజెండా ఏమిటన్నారు. జనసేనలో ఆ పార్టీకి పవన్‌కళ్యాణ్ తప్పా పోటీ చేసేవారు ఎవరు వున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరికతో బలం పుంజుకుంటుందా అన్నప్రశ్నకు ఏపిలో కాంగ్రెస్ ఎక్కడవుందని మంత్రిపెద్దిరెడ్డి ఎదురు ప్రశ్న వేశారు. ఒకటి రెండు చోట్ల మా పార్టీ టికెట్లు రానివారు, అసమ్మతివారు ఆ పార్టీలో చేరి వుండవచ్చన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాలేదని కనీసం పది, పదిహేనేళ్లు ఆ పార్టీ పుంజుకునేందుకు సమయం పట్టవచ్చన్నారు. గతంలో తాను కూడా కాంగ్రెస్‌లో ప్రధాన పదవుల్లో పనిచేశానని తిరుపతిలో సోనియాగాంధీ సభ తన ఆధ్వర్యంలో జరిగిందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ బలంపై ప్రచారం చంద్రబాబు కుట్రలో భాగమేనన్నారు. విజయవాడ ఎంపి కేసినేని వ్యవహారంపై నో కామెంట్ అన్నారు. సీమలో వైసిపి గతంలో మాదిరే అత్యధిక స్థానాల్లో గెలుస్తుందన్నారు. ఆళ్లగడ్డ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమ ద్రోహి జగన్ అనడాన్ని ఊటంకిస్తూ ఉప్పుకారం తినేవాళ్లు ఎవరైనా అలాంటి మాటలు చెబుతారా అన్నారు. కుప్పంలో ఏడుమార్లు గెలిచి అక్కడ హంద్రీనీవా నీరు కూడా ఇవ్వలేదని సిఎం జగన్ ఇచ్చారన్నారు. మున్సిపాలిటీని సైతం రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్‌డివిజన్లను తమ ప్రభుత్వమే చేసిందన్నారు. తనను ఎన్నుకున్న కుప్పంనే అభివృద్ధి చేయని చంద్రబాబు రాష్ట్రానికి ఏమి చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో వుందన్నారు. కుప్పం, హిందూపురం కంచుకోటలు కాదు అడి డొళ్ల అని అభివర్ణించారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తాజా వివాదంపై మాట్లాడుతూ హంద్రీనీవా నీటి కేటాయింపుల్లో ఉమ్మడి జిల్లాలు అనంత, చిత్తూరు, కడపకు వున్నప్పటికి అనంతలో దుర్భిక్షపరి స్థితుల వల్ల తాము ఏనాడు అభ్యంతరం చెప్పలేదన్నారు. అంతేకాకుండా కుప్పంలో హంద్రీనీవా పనులు చంద్రబాబు తన హయాంలో చేయకపోతే సిఎం జగన్ చేశారని అందుకే నెలరోజుల్లో నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఎమ్మెల్యే ఎందుకు అలా మాట్లాడిందో అర్థం కావడంలేదన్నారు. హిందూపురం వైసిపిలో విభేదాలపై మాట్లాడుతూ అలాంటివి ఏమి లేవన్నారు. పోలీసు అధికారి అయిన ఇక్బాల్‌ను ఇక్కడ పార్టీని పికప్ చేస్తాడనుకున్నామని కాని అలా జరగకపోవడంతో అందుకే కొత్త అభ్యర్థిని బరిలోకి దించామన్నారు.

వాస్తవానికి ఇక్బాల్ హిందూపురంకు చెందిన వాడుకాదని కర్నూల్‌కు చెందిన వాడని మేమే ఇక్కడ తెచ్చిపెట్టామని గత ఎన్నికల్లో 8 వేల ఓట్లు అదనంగా తెచ్చుకుని వుంటే ఆయన గెలిచి వుండేవాడన్నారు. సవీన్‌నిశ్చల్ పర్యటనకు దూరంగా వుండడంపై మాట్లాడుతూ నిన్నటి రోజు తనను వచ్చి కలిశాడని తనకు పర్సనల్ కారణం వున ్నదన్నారు. సర్దుబాటు చేసి పరిష్కరిస్తామన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్‌కు టికెట్ దక్కకపోవడంపై మాట్లాడుతూ పార్టీలో ఏదో ఒక పదవిని కేటాయించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. హిందూపురంలో వైసిపి వారందరూ పార్టీ గెలుపుకోసమే 99 శాతం పనిచేస్తారని, స్వయంగా ఎన్నికలను తానే ఇక్కడ పర్యవేక్షిస్తానని పరోక్షంగా క్యాడర్‌కు ముందస్తు హెచ్చరికలు ఇచ్చారు.

రెండు సీట్లకు పట్టుబడుతున్న పరిటాల కుటుంబం

- రాప్తాడు, ధర్మవరం స్థానాలపై కన్ను
- ధర్మవరం స్థానంఎవరికి దక్కేను...?

పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, గోనుగుంట్ల సూర్యనారాయణ, చిలకం మధుసూధన్ రెడ్డి

అనంతపురం, జనవరి 10, ప్రభాతవార్త బ్యూరో:

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు శాసనసభ స్థానంతో పాటు ధర్మవరం శాసన సభస్థానాన్ని కూడా మాజీమంత్రి పరిటాల సునీత కుటుంబీకులు సీట్లు దక్కించుకోవాలని గట్టిగా సన్నాహాలు చేస్తున్నారు. రాప్తాడు నుండి మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఉండి యువనాయకుడు పరిటాలశ్రీరామ్‌లు టిడిపి టికెట్ దక్కించుకొని వచ్చే ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఆ రెండు స్థానాల్లో సీట్లు దక్కించుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. రాప్తాడు స్థానంతో పాటు ధర్మవరం స్థానానికి కూడా పరిటాల కుటుంబానికి తెలుగుదేశం అధిష్టానం సీట్లు కేటాయిస్తుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే తెలుగుదేశం జనసేనతోపొత్తు పెట్టుకుంది. బిజెపి తోపొత్తుఉంటుందా? లేదా? అన్నది ఇంకా తెలియరావడంలేదు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం స్థానాన్ని జనసేన లేదా బిజెపికి ఏమైనా కేటాయిస్తారా? ఆ పార్టీలకు కోస్తా జిల్లాల్లో ఇచ్చి ధర్మవరాన్ని తెలుగుదేశం అభ్యర్థే బరిలో ఉంటారా? అన్నది సస్పెన్స్‌గా ఉంది. తెలుగుదేశం అభ్యర్థే ధర్మవరం స్థానం నుండి బరిలోకి దించాలనుకుంటే ప్రస్తుతం ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు సీటు ఇస్తారా? లేక ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు ఇస్తారా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. రాప్తాడు శాసన సభ స్థానం నుండి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున మాజీమంత్రి పరిటాలసునీత వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై గెలుపొంది, టిడిపి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో రాప్తాడు స్థానంనుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పరిటాలశ్రీరామ్‌పై విజయం సాధించి సంచలనం సృష్టించారు. పరిటాల కుటుంబాన్ని ఓడించడంతో వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా అవకాశం వస్తుందని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆశించినా ఫలితం దక్క లేదు. ఈనేపథ్యంలో 2019 ఎన్నికల్లో ధర్మవరం శాసన సభ స్థానంలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి చేతిలో టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ ఓటమి పాలయ్యారు. ఎన్నికలు పూర్తయినా కొద్ది కాలానికి కొందరు టిడిపిలో ఉన్న సుజాన చౌదరి, సి.ఎం.రామేష్ లాంటి ముఖ్యులు బిజెపిలో చేరారు. వైసిపి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందనే కారణంతో వారు అప్పట్లో టిడిపి నుండి బిజెపిలోకి వెళ్ళినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులు చేయడంవల్ల తాను ఇప్పటికీ పార్టీలో ఉంటే కార్యకర్తలపై దాడులు పెరుగుతాయన్న కారణంతో మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ అప్పట్లో టిడిపి నుండి బిజెపిలోకి వెళ్ళిపోయారు. ఆ క్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పరిటాల శ్రీరామ్‌కు పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఇటీవల కాలంలో ఒక వైపు యువనేత పరిటాల శ్రీరామ్, మరో వైపు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం టిడిపి టికెట్ కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇద్దరూ తమకే ధర్మవరం టిడిపి టికెట్ వస్తుందని తమ సన్నిహితుల వద్ద గంటాపథంగా చెబుతున్నారు. మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపిలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై తమ మద్దతు దారుల ద్వారా ధర్మవరంలో వివిధ కార్య క్రమాలు చేపట్టాడు. ఆయన కూడా ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపిలో ఉన్నప్పటికీ వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉన్నాడు. ఇదే సమయంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఇటీవల కాలంలో ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఫ్యాక్షన్‌కు వ్యతిరేకంగా పండ్ల మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉధృతంగా చేపట్టి జనం ముందుకు వెళ్ళేందుకు యత్నించాడు. గత 5 రోజులుగా ధర్మవరం పట్టంలో పాదయాత్రలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాడు. ఈ నేపథ్యంలో ధర మ్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొని మాటల యుద్ధానికి శ్రీకారం చుట్టారు. ఈ పరిస్థితుల్లో ఫిబ్రవరి నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్నందున వీరిద్దరిలో టిడిపి టికెట్ ఎవరికి వస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ధర్మవరంకు చెందిన చిలకం మధుసూధన్ రెడ్డి జనసేన పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా కీలకంగా ఉన్నాడు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో ఉన్న సంబంధాల ఆధారంగా చిలకం మధుసూధన్ రెడ్డి జనసేన టికెట్ ధర్మవరం నుండి తెచ్చుకుంటాడా? లేదా? అన్నదికూడా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో మాజీమంత్రి పరిటాల సునీత రాబోయే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుండి బరిలోకి దిగేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. గత కొన్నేళ్ళుగా మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ వైసిపి ప్రభుత్వం వ్యతిరేక చర్యలను, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చర్యలను ప్రశ్నిస్తూ జనంలోకి వెళుతోంది. ఈపరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో రాప్తాడు నుండి పరిటాల సునీతకు ధర్మవరం నుండి పరిటాల శ్రీరామ్‌కు టిడిపి టికెట్ దక్కుతాయా? లేదా? అన్నది రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఎన్నికల్లో మహిళలకు పెద్దపీట
- హిందూపురంలో రెండు స్థానాలు బిసి మహిళలకే
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

లేపాక్షి, జనవరి 10 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఓటు వేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం సమీక్షా సమావేశంలో భాగంగా బుధవారం లేపాక్షి మండలంలోని పులమతి, మానేపల్లి, సిరివరం, కంచిసముద్రం, మైదుగోళం, లేపాక్షి గ్రామాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి పట్టం కడుతున్నారని అయితే అభివృద్ధి శూన్యమన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 7100 ఎకరాలు పారిశ్రామికవాడకు కేటాయిస్తే ఆ తరువాత వచ్చిన తెలుగుదేశంపార్టీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అక్కడ చేపట్టలేదన్నారు. మౌళిక వసతులు లేక పలువురు పారిశ్రామికవేత్తలు అక్కడి నుండి బయటకు వెళ్లడం జరిగిందన్నారు. హిందూపురంలో నందమూరి కుటుంబానికి చెందిన వ్యక్తులు ఎమ్మెల్యేలు కావడంతో నియోజకవర్గాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో స్థానికులకే పట్టం కట్టాలని మంత్రి పేర్కొన్నారు. ఇంతవరకు బిసి మహిళలకు హిందూపురం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం కల్పించారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం వల్లే పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. వైసిపి పాలనలోనే అనంతమైన అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి పంచాయతీకి కోట్లాది రూపాయలను అందించిన ఘనత వైసిపి పార్టీకే దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా మహిళల అభివృద్ధి జరిగిందన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలు 100 పేజీల శ్వేతపత్రాన్ని విడుదల చేశారని అందులో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని సక్రమంగా అమలు పర్చలేదన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో సంక్షేమ పథకాలు టిడిపి నేతలకు బంధువులకు ఇచ్చారే కానీ ఇతరులకు ఇవ్వలేదన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా వైసిపి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. విద్యా, ఉద్యోగం కోసం వైసిపి విశేష కృషి చేసు్తందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆసరాకింద 27 వేల కోట్ల రూపాయలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప ్తంగా 76 శాతం మంది రైతులకు రైతు కూలీలకు పంటలు పెట్టుకునేందుకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు రైతుకు ట్రాక్టర్, మహిళలకు బంగారం ఇస్తామంటూ అపద్దాల హామీలతో ముందుకు వస్తారని మీరు జాగ్రత్తగా వుండాలని సూచించారు. మీకు మంచి చేసిన వారికి మద్దతుఇవ్వాలనికోరారు. హిందూపురం నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి దీపిక, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయగిరిజమ్మ,మధుమతిరెడ్డి, బలరామిరెడ్డి, కన్వీనర్ నారాయణస్వామి, వైస్‌ఎంపిపి అంజనరెడ్డి, నీలావతి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థనారాయణ, నిర్మలమ్మ, ఎంపిటిసి జైకిసాన్, మైనార్టీ నాయకులు నిషార్‌అహ్మద్, లేపాక్షి మండలానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అంగన్‌వాడీలకు అండగా ఉంటాం- మాజీమంత్రి పల్లె

దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట గత 30 రోజులుగా నిరసన చేస్తున్న అంగన్‌వాడీలకు తాము అంతా అండగా నిలుస్తామనిమాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు. బుధవారం నిరసన శిబిరంలో వ ల్లె వ మా ట ్లా డ ు త ూ , ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, రాష్ట్ర భవిష్యత్తును అధోగతి పాలు చేస్తున్నారని, రాష్ట్రలో ఎటు చూసినా నిరసనలు, ధర్నాలతో ఇంత పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి తమ హక్కుల సాధనకు నిరసన చేపడుతుంటేకనీసం ప్రభుత్వం వారికినచ్చజెప్పే ప్రయత్నం కూడా చేయలేదంటే ఆయననిరకుంశ పాలనకు అద్దంపడుతోందన్నారు. మహిళలు గత 30 రోజులుగా నిరసనలు తెలుపుతున్నా వారికి ఇచ్చిన హామీలను, వారి హక్కులను కాలరాస్తోందని,సమానపనికి సమాన వేతనం ఇవ్వల్సిందేనని సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం వారికి రావాల్సిన అన్ని సదుపాయాలు ప్రభుత్వం అందజేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపట్ల ఏ ఒక్కరూ ఆనందంగా లేరన్నారు. కనుక ఇలాంటి రాక్షస పాలనను మనకు అక్కర్లేదని, రాబోయే ఎలక్షన్‌లలో ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్ రెడ్డిని వైసిపి ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలిపే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పల్లెతో పాటు తెదేపా, జనసేన నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు,మహిళలు, అంగన్‌వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం డివిజన్‌లో ఫేస్4లో ఉన్న 225 మంది శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం ఈ చేతకాని ప్రభుత్వ పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి విమర్శించారు. బుధవారం గత 10 రోజులుగా జీతాలు రాక శ్రీరామిరెడ్డి పంపులను ఆఫ్ చేసి పంప్ హౌస్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నంలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈఈలతో మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ సీఈఓతో ఫోన్లో మాట్లాడి వెంటనే కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను అందించాలని, నీటి పంపును పునరుద్ధరించి తాగునీటి సమస్యను నివారించాలని కోరారు. ఇందుకు అధికారులు స్పందించి ఒక రోజు వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ అర్జీ శివశంకర్, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు,మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగరాజు, మల్లిపల్లి నారాయణ, కొండయ్యచౌదరి, బండి గోపాల్, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు.. మన జన్మహక్కు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా వెంటనే నమోదు చేసుకోండి, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించండి రాష్ట్ర ఉత్తమ వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పిలుపు నేటి యువత, విద్యార్థిని, విద్యార్థులు జనవరి 1, 2024కి 28 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలి. భారతీయులుగా ఓటు ప్రాథమిక హక్కు, ఆ హక్కు అందరు కలిగి ఉండాలని, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలి. అంటే ఓటు ద్వారా ప్రతి 5 సంవత్సరాలకి ఒక్కసారి మనకు కావాల్సిన ప్రజలకు అవసరమైన నాయకున్ని ఎన్నుకోవడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క యువత తప్పకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా మీ దగ్గర పోలింగ్ స్టేషన్స్‌లో నమోదు చేసుకోవాలని స్థానిక మదర్‌థెరిస్సా మహిళా సంఘము వారు నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వినియోగదారుల సంఘ సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, ఓబుళరాజు, కరణం మల్లికార్జున బాబు, రోజ్లీ రాజేష్, బాబా, గంగమ్మ టీచర్ ప్రెస్కిల్లా, స్వరూప్, బిఎస్‌ఎన్‌ఎల్ ఇంజినీర్‌నారాయణ, వెటర్నరీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

30వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

బ్రహ్మసముద్రం జనవరి 10 ప్రభాతవార్త,

30వరోజును సూచిస్తున్న అంగన్‌వాడీలు

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంముందు అంగన్‌వాడీలు,ఆయాలు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని నిరవధిక మమ్మెలో భాగంగా బుధవారం అంగన్‌వాడీలు వినూత్న రీతిలో ధర్నా నిర్వహించారు 30 రోజులు నిరవధిక సమ్మెలో భాగంగా 30ను సూచిస్తూ అంగన్‌వాడీలు నిరసనలు తెలిపారు.ప్రభుత్వం తమ డిమాండ్‌లను పరిష్కరించేవరకు సమ్మె అపే ప్రశక్తేలేదంటూ హెచ్చరించారు.

జయహో బీసి బహిరంగ సభను విజయవంతం చేయండి-శ్రీరాములు

బ్రహ్మసముద్రం జనవరి 10 ప్రభాతవార్త,

మండల కన్వీనర్ శ్రీరాములు

మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశంపార్టీ జయహో బీసి బహిరంగ సభను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.మండల వ్యాప్తంగావున్న కార్యకర్తలు నాయకులు తెదేపా శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ కార్యక్రంకు కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పాల్గొని కార్యక్రమంను ఉద్దేశించి కార్యకర్తలను కార్యకర్తలకు దిశానిద్దేశం పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సేనికులుగా చేయాల్సిన కార్యక్రమాలను వివరిస్తారని తెలిపారు.

దళితుల గొంతుకోసిన జగన్‌రెడ్డి...

జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి అంజిబాబు...

కణేకల్లు, జనవరి 10 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళితులను నట్టేట ముంచాడటూ టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి హనకనహాళ్ అంజిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఈ వైకాపా అరాచకపాలన పురుడు పోసుకున్న నాటి నుండి నేటి వరకు ఈ జగన్‌రెడ్డి దళితుల పాలిట రక్షాసుడిగా మారాడన్నారు. 2019-2023మధ్య ఎస్సీ కార్పొరేషన్‌ను పేరుకు ముచ్చటగా మూడు మాదిగ, మాల, రెల్లి కార్పొరేషన్లుగా విడగొట్టి ఒక్క రూపాయి ఆ కార్పొరేషన్కు ఇవ్వకుండా దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకుండా దళితుల పొట్ట కొట్టాన ఘనుడు ఈ జగన్‌రెడ్డి అన్నారు. 27సంక్షేమ పథకాలను పూర్తిగా రద్దు చేసి దళితులను చిన్నచూపు చూస్తున్న దుర్మార్గుడు ఈ జగన్‌రెడ్డి అని, దళితుల మాన ప్రాణాలు తీస్తుంది ఈ వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో దళితు మహిళలకు కూడా రక్షణ కరువైందన్నారు. వైకాపా ప్రజా ప్రతినిధులు దళితులను చంపి డోర్ డెలవరి చేసినా, శిరో ముండనంచేసినా, కొట్టి హింసించినా దాహమంటే మూత్రం తాగించినా ఆ సంఘటనలను చూసి పైశాచిక ఆనందం పొందుతాడే తప్ప వాళ్ల మీద ఇప్పటికి ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదన్నారు. దళితులంటే ఎంత అస్యహ్యం, చిన్న చూపు చూస్తున్నాడో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. దళితులంతా 2024 ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కడానికి సిద్దంగా ఉన్నామన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం...

బొమ్మనహాళ్, జనవరి 10 ప్రభాతవార్త:

క్రీడల్లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు..

విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని అప్పుడే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపిడిఓ షకీలాబేగం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో, మండల పరిధిలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాల్లో మండల స్థాయి అదుద్దాం-ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఎంపిడిఓ షకీలాబేగం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుద్దాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఆమె పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపుఓటములు రెండు సమానాంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కబడ్డి, వాలీబాల్, క్రికెట్ పోటీలను అధికారులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ విజయమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు హాలీమా, భోగేష్, పంచాయితీ కార్యదర్శులు లోకేష్, మహేష్,శివన్న, కుళ్లాయి, రవికుమార్, బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గౌరిగానిపల్లికి రహదారిని ఏర్పాటు చేయండి

-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గౌరిగానిపల్లి గ్రామస్తుల వినతి

లేపాక్షి, జనవరి 10 ప్రభాతవార్త

మంత్రితో మాట్లాడుతున్న గౌరిగానిపల్లి ప్రజలు

మండలంలోని మానేపల్లి గ్రామంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరుల సమావేశం ముగించుకుని బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మానేపల్లి పంచాయ తీలోని గౌరిగానిపల్లి గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తమ గ్రామానికి రహదారి ఏర్పాటుచేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా గౌరిగానిపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ గత 40 ఏళ్లగా అనేక మంది మా గ్రామాన్ని రాజకీయ నాయకులు, అధికారులు సందర్శించిన సమయాల్లో తమ గ్రామానికి రహదారి ఏర్పాటుచేయాలని విన్నవించామన్నారు.అయినా అటు తెలుగుదేశంపార్టీగానీ, ఇటువైసిపినాయకులుగానీ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వర్షాకాలంలో మా గ్రామ రహదారి బురుదమయమై పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. నడిచేందుకు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రతి రోజు గ్రామం నుండి విద్యార్థులు, కూలీలు ఆ రహదారి గుండా రావాలంటే పలు సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. కనీసం మీరైనా మా గ్రామ రహదారిని బాగు చేయాలని గ్రామస్తులు మంత్రికి విన్నవించారు. అందుకు స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంటనే గౌరిగానిపల్లి గ్రామానికి రహదారిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో గ్రామస్తులకు వెనుతిరిగారు.

జగన్ గెలుపుకు కృషి చేద్దాం.... మెట్టు

రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:

మెట్టును సన్మానిస్తున్న కార్యకర్తలు...

త్వరలో జరగబోయే సర్వత్రిక ఎన్నికల్లో మనమందరం కష్టపడి జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించడానికి కృషి చేద్దామని ఏపిఐఐసి ఛైర్మెన్, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జీ మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డు మరియు 10వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ ఏటూరి అనిత నివాసానికి చురుకోగా వారు మెట్టును వారు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్లీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఆరవ శివప్ప, వైస్ ఛైర్మెన్ వలీబాష, పోరాళ్ల శివ, నిజాం తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..మెట్టు

కణేకల్లు, జనవరి 10 ప్రభాతవార్త:

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు...

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అన్ని వేళలా అండగా ఉంటా నని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేయాలని ఏపిఐఐసి ఛైర్మెన్, వైయస్ఆర్ సిపి రాయదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. బుధవారం కణేకల్లు పట్టణంలో పర్యటించారు. ముందుగా శ్రీ చిక్కన్నేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేశారు. మెట్టు రాకతో కార్యకర్తల్లో నూతనఉత్సహంరేగింది. బాణాసంచా పేల్చి ఘనంగా స్వాగతం ఫలికారు. స్థానిక వైసిపి కార్యాలయం నందు కార్యాకర్తల సమావేశంలో మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ కోసం ప్రతిఒక్కరు సైనికులాగా పని చేయాలన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే ఏ కార్యకర్త అయినా పార్టీ దృష్టిలోనే ఉంటారన్నారు. అలాంటి వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. 2024లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ప్రధాన ధ్యేయంగా కార్యకర్తలు నడుం బిగించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసే విధంగా ప్రతిఒక్కరు కార్యకర్తపనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆలూరు చిక్కన్న, నాయకులు జయరాంరెడ్డి, ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, పైనేటి తిమ్మప్ప, కేశవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నా కట్టే కాలేవరకు తెలుగుదేశం జెండాతోనే...

- మాజీ జడ్పిఛైర్మెన్ పూలనాగరాజు -మా సొంత కార్యక్రమాలను రాజకీయాలకు అంటకట్టడం సరికాదు...

- కాలవ శ్రీనివాసులే మా బాస్....

రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:

విలేఖర్లతో మాట్లాడుతున్న మాజీ జెడ్పిఛైర్మెన్ పూల నాగరాజు

తెలుగుదేశం పార్టీ అంటే అంతులేని అభిమానం, ఇప్పటికి, ఎప్పటికి భ్రతికి ఉన్నంత కాలం చివరకు కట్టే కాలేవరకు తెలుగుదేశం తోనే ఉంటా నని మాజీ జడ్పి ఛైర్మెన్ పూలనాగరాజు పేర్కొన్నారు. బుధవారం సాయంకాలం పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. గుమ్మఘట్ట మండలం కలుగోడు వద్ద ఉన్న మా వ్యవసాయ క్షేత్రంలో పది సంవత్సరాలకోసారి ఇంటి దేవతను పూజిస్తూ మా బందువర్గానికి, మిత్రులకు, శ్రేయోబిలాషులకు వింధు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే ఈ నెల 12వ తేదీ మా వ్యవసాయ క్షేత్రంలో ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీనిని కొందరు గిట్టని వాళ్లు రాజకీయాలకు అంటగట్టారని సోషియల్ మీడియాల్లో వింధు రాజకీయాలంటూ మెసేజులు పెట్టడం సభబుకాదన్నారు. మా వ్యవసాయ క్షేత్రంలో జరిగే వింధుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులను, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డిని ఆహ్వానించడం జరిగిందన్నారు. మేమంతా కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషిచేస్తామని, దీంతో ఎలాంటి రాజకీయ విద్వేషాలకు తావులేదన్నారు.

సమావేశమైన వాల్మీకి నాయకులు

-ఎంపి టికెట్ ఇవ్వండి -బాలయ్యను కలిసిన కుల సంఘాలు

హిందూపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బాలకృష్ణకు ఒడ్డె ఓబన్న చిత్రపటాన్ని అందచేస్తున్న దృశ్యం

హిందూపురం ఎంపి టికెట్ మాకే ఇవ్వాలని బుధవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కుల సంఘ నాయకులు కలిసి కోరారు. ఇందులో భాగంగా వడ్డెర సంఘం నాయకులు హిందూపురం ఎంపి టికెట్‌తో పాటు పుట్టపర్తి నియోజకవర్గం, కావలి, గుంటూరు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టికెట్లను వడ్డెర కులస్తులకు కేటాయించాలని ఎమ్మెల్యే బాలకృష్ణకు వినతిపత్రాన్ని అందచేశారు. దీంతో పాటు గురువారం జరిగే వడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వడ్డెర కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అమరావతి రాజధానిలో ఒడ్డె ఓబన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు దేవళ్ల మురళి, కొల్లకుంట అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం ఎంపి టికెట్ ఇవ్వాలని వాల్మీకులు పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సమావేశమై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వినతిపత్రాన్ని అందచేశారు. దీనిపై ఎమ్మెల్యే బాలకృష్ణ స్పందిస్తూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబికా లక్ష్మినారాయణ, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

హిందూపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త

బహుమతులు అందచేస్తున్న దేశాయి మురళి

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బుధవారం కమిటీ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి ప్రసాద్ చేతుల మీదుగా మొదటి బహుమతి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొటిపి నాగేశ్వరరావు చేతుల మీదుగా రెండవ బహుమతి అందచేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి జిల్లా కమిటీ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు దేశాయి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు రామమూర్తి, మారుతిరావు, జిల్లా కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ సమస్యలపై న్యాయం చేయకపోతే ఉద్యమిస్తాం- సాకే హరి

కంబదూరు,జనవరి 10,ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెదలైన ఎస్సీ, ఎస్టీ సమ స్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర ఆధ్యక్షులు సాకే హరి హెచ్చరిం చారు. బుధవారం కంబదూరు మండల తహశీల్దార్ నయాజ్ అహమ్మద్‌ను జేఏసి ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ మండల పరిధిలోని దళిత,గిరిజనులు జగనన్న ఇంటి పట్టాలు కావాలని అడిగితే మంత్రి చెబితేనే ఇస్తామని రెవెన్యూ ఆధికారులు చేప్పడం అన్యాయమన్నారు.ఏళ్ల తరబడి సాగు చేసుకోవడానికి భూమి కావాలని ఆర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదన్నారు.కోంతమంది రెవెన్యూ ఆధికారులకు డబ్బులు ఇచ్చి దర్జాగా జగనన్న లేఔట్‌లో ఆక్రమంగా పట్టాలు లేకున్నా ఇల్లు కట్టుకుంటున్నారని వాపోయారు.ఇదే వియాన్ని తహశీల్దార్ దృష్టికి తెస్తే బోర్డు పెట్టాము చర్యలు తీసుకుంటామని మాయ మటలు చెప్పారు.కానీ కబ్జాదారులు మాత్రం దర్జాగా ఇల్లు కట్టుకుంటున్నారని తెలిపారు.రెవెన్యూ ఆధికారుల దగ్గరికి సమస్యల మీద వచ్చిన దళిత గిరిజనుల పట్ట నిర్లక్షంగా వ్యవహరిస్తూ పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటేస్తున్నారని ఆవెదన చెందారు.దళిత స్వతంత్ర సమరయోదులు హిందీ నరసప్ప,లక్ష్మి దేవమ్మల పేర్లమీద స్మృతి వనాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎరుకుల సంక్షేమ సంఘం సుబ్బరాయుడు,జేఏసి తాలుకా మండల ఆధ్యక్షులు చెలిమప్ప,డాబా రమేష్,సీనిరయ్ నాయకులు ధన తిమ్మప్ప, వంటారెడ్డిపల్లి నాగరాజు,అండేపల్లి నాగన్న,కురాకులపల్లి గోపాల్,చిన్నెపల్లి ప్రతాప్,జక్కిరెడ్డిపల్లి నరసింహులు,రామకృష్ణ, ఓబులేసు,ఈశ్వర్, నాగేంద్ర,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

వినతిని అందజేస్తున్న దృశ్యం

విధులకు హాజరుకాని అంగన్వాడి ఉద్యోగులకు నోటీసులు

కంబదూరు,జనవరి 10,ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రం

సి ఐటియు, వివక్షాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేవ్ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు గత 29 రోజుల నుంచి సమస్యలు పరిష్కరిం చాలని కొనసాగిస్తున్నారు. అయితే ఈ సమ్మె కారణంగా చిన్నపిల్లలకు, గర్భిణి స్త్రీలకు సౌష్టిక ఆహారమందక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.ఈ నెల 8న విధులకు హాజరు కావాలని సమ్మెలో ఉన్న అంగన్వాడీలపై ప్రుత్వం ఎస్మా ప్రయోగించింది.అయినా కూడా ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి విధులకు గైహాజరు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న సిడిపిఓల చేత అంగన్వాడీలకు నోటీసులు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులో భాగ్గఆ కంబదూరు ఐసిడిఎస్ పరిధిలో 198 అంగన్వాడీ టీచర్లు ఉండగా 196 మంది సమ్మెలో పాల్గొన్నారు.సిడిపిఓ వనజఅక్కమ్మ బుధవారం మీడియాకు తెలిపారు.మిగిలిన ఇద్దరు ఇతర కారణాల వల్ల సమ్మెలో పాల్గొనలేదని ఆమె తెలిపారు.177 మంది హెల్పర్లకుగాను 173 మంది విధులకు హాజరు కాకుండా సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆమె మీడియాకు వెల్లడించారు.మిగతా నలుగురు కూడా ఇతరత్ర కారణాలవల్ల సమ్మెకు దేరంగా ఉన్నట్లు తెలుసుస్తోంది అన్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధులకు హాజరు కాని అంగన్వాడీలకు నేటి నుంచి నోటీసులు అందజేస్తున్నట్లు ఆమె తెలియజేశారు.పది రోజుల్లో నోటీలకు స్పందించి వివరణ ఇవ్వకపోతే అంగన్వాడీల విధుల నుండి తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ప్రారంభమైన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

కంబదూరు,జనవరి 10,ప్రభాతవార్త:

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభ దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా పోటీలను ఎంపిడిఓ సుధకర్ రాజు,పిడి లలితమ్మ,వౌసిపి విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు శ్రీకాంత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కబడ్డి,వాలీబాల్,బ్యాట్‌మిటన్,క్రికెట్ ఆటల పోటిలను నిర్వహిస్తున్నట్లు మీడియాకు తెలిపారు.మండల స్థాయిలో గెలచిన జట్ల నుంచి నైపుణ్యగల క్రీడాకారులను తీసి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు వారు వెల్లడించారు.వారి అభిప్రాయాలను వ్యక్త పరుస్తూ సీఎం సగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆంధ్ర కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసిన సెబ్ అడిషనల్ ఎస్పీ

కంబదూరు,జనవరి 10,ప్రభాతవార్త:

తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం నందు ఆంధ్ర కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టును బుధవారం అనంతపురం జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పి రామకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా రాత్రిబవళ్లు తనిఖీలను చేపట్టి కర్ణాటక మద్యం ఇతర అక్రమ రవాణపై నిఘా ఉంచాలని పోలీసులకు ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ, వాల్మీకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదు

- ఆవేదన చెందిన ఎస్సీ నాయకులు

కళ్యాణదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త

మాట్లాడుతున్న నేతలు

కళ్యాణదుర్గం నియోజకవర్గ బ్రహ్మానముద్రం మండల కేంద్రంలో బుధవారం సమన్వయకర్త తలారి రంగయ్య పర్యటన సందర్భంగా బ్రహ్మసముద్రం మండలంలో వైఎస్ఆర్‌సిపి ఎస్సీ నాయకులు చాలా ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి బ్రహ్మసముద్రం మండలంలో అన్ని గ్రామాల్లో ఉండే ఎస్సీ, ఎస్టీ, వాల్మీకులకు ఓట్లు వేయించుకున్న తరువాత నాయకులను, కార్యకర్తలను పట్టించుకునే నాథుడే లేడని మండల పరిధిలోని వైఎస్ఆర్‌సిపి కార్యక్రమాల్లో ఇతర పార్టీ మీటింగులు జరిపిన ఎస్సీ, ఎస్టీలకు పిలుపు ఉండదని తెలిపారు. బ్రహ్మసముద్రం మండలంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ బసవరాజు ఎస్సీ, ఎస్టీ, వాల్మీకులకు కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. నియోజకవర్గంలో అన్ని మండలాల ఎస్సీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చారు, కానీ బ్రహ్మసముద్రం మండలంలో ఎస్సీలకు ఎవరికీ నామినేటెడ్ పదవులు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ దేవపుత్ర, సూగేపల్లి సురేంద్ర, వేపులపర్తి మంజు, కన్నేపల్లి రాజు, చేలిమేపల్లి ఆంజినేయులు, చేలిమేపల్లి మారెన్న, చేలిమేపల్లి ఎం.ఆంజినేయులు, పాలవెంకటాపురం ధనుంజయ, గుండిగానిపల్లి గంగాధర్, మామూడురు పాతన్న, వేపులపల్లి సిద్దేష, వేపులపర్తి వేములప్ప, సూగేపల్లి చన్నమల్ల, పోలేపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. పోలేపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

-అవార్డును ప్రధానంచేసి సత్కరించిన జై కిసాన్ ఫౌండేషన్

ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త

03ATP10_03ATP10.qxd 10-01-2024 PM 11:53 Page 1

ఉరకలెత్తే ఉత్సాహంతో యువత
- ప్రత్యేక డ్రస్ కోడ్‌తో పాల్గొన్న క్రీడాకారులు

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడాపోటీలను తిలకిస్తున్న ఎంపిడిఓ, ఎంపిపి

శింగనమల,
జనవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర పోటీలలో ఉరికెత్తే ఉత్సాహంతో యువత పాల్గొన్నారు. గత నెల డిసెంబర్ 26న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర పోటీలు బుధవారం మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రత్యేకంగా డ్రెస్ కోడ్‌తో క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీలను ఎంపిపి యోగేశ్వరి, ఎంపిడిఓ నిర్మలాకుమారి, సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఈఓఆర్డి మురళీ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు ఓబిరెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు వివిధ గ్రామాల నుంచి మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతు సంఘం (ఏఐకెఎస్) రాష్ట్ర కార్యదర్శిగా చిరుతల మల్లికార్జున

అనంతపురం న్యూటౌన్, జనవరి 10 ప్రభాతవార్త

చిరుతల మల్లికార్జున

రాజమండ్రిలో జరిగిన రైతు సంఘం రాష్ట్ర మహా సభలలో అనంతపురం జిల్లాకు చెందిన సి.మల్లికార్జునని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకు న్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులుగా చిన్నప్ప యాదవ్ గోవిందు వన్నారెడ్డి బండి రామకృష్ణ పిట్ల రామ కృష్ణ టి.నారాయణస్వామి లలితమ్మ, వెంకట్రాము డు, వెంకటనారాయణ గోపాల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన సి.మల్లికార్జున మాట్లాడుతూ.. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి రైతు సం ఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకి, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ముప్పల నాగేశ్వ రరావుకి సత్యనారా యణమూ ర్తికి రైతు సంఘం రాష్ట్ర సమితి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఎస్ఐ ఉద్యోగానికి సెలెక్ట్ అయిన అశోక్‌ను సన్మానించిన కూడేరు సింగిల్ విండో ప్రెసిడెంట్‌వడ్డే గంగాధర్

అశోక్‌ను సన్మానిస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు వడ్డే గంగాధర్

కూడేరు, జనవరి 10 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబం నుంచి, కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు పెద్దలు. క్రమశిక్షణ పట్టుదల అకుంఠిత దీక్షతో ఇష్టపడి శ్రమిస్తే.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని మరోసారి నిరూపించారు. బెలుగుప్ప మండలం కాలువ పల్లి గ్రామానికి చెందిన వడ్డే అశోక్, చిన్నప్పటి నుంచి ఉన్నత ఉద్యోగం ద్వారా ప్రజలకు సేవలు చేయాలన్న సంకల్పంతో అహర్నిశలు శ్రమించి ఎస్సై ఉద్యోగాన్ని సాధించాడు. వడ్డే సామాజిక వర్గానికి చెందిన అశోక్ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారనికూడా సింగగిల్ విండో ప్రెసిడెంట్ గంగాధర్ అశోక్‌ను అభినందించారు. బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎస్సైగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరుకున్నారు.

రఘు సైనిక్ స్కూల్‌ను సీజ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 10 ప్రభాతవార్త

.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రఘు సైనిక్ స్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంత పురం జిల్లా డిఇఓ నాగరాజుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. పండగ సెలవు దినాలలో పాఠశాల నిర్వ హిస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టా రాజ్యంగా పాఠశాలలు నిర్వహి స్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా 9వ తేది నుంచి 18వ తేది వరకు పండుగ సెలవులు ప్రకటించింది. కానీ రఘుసైనిక్ స్కూల్ మాత్రం విద్యార్థులకు సెలవులుప్రకటించకుండా ప్రభుత్వ నిబంధనలు తుం గలో తొక్కుతూ విద్యార్థులకు యధా విధిగా తరగతులు నిర్వహిస్తు న్నారన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, గిరి, నగర అధ్యక్షుడు బీమేష్ తదితరులు పాల్గొన్నారు.

బచపన్ ఎ ప్లే స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబాలను నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రాంనగర్‌లోని బచపన్ ఎ ప్లే స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా జరుపకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారు లు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేశారు. భోగి పళ్లు పోసి, భో గి మంటలు వేసి, పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. బోధనా సిబ్బంది అందరూ కలిసి పొంగలి నీ కుండలో వండి ఆ ప్రసాదాన్ని పిల్లలికి పంచారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా గంగిరెద్దు, హరిదాసులు వచ్చి పిల్లలను ఆనందించారు. ఈ పండుగ సందర్భంగా ఉపాధ్యాయులకి రంగ వల్లులు పోటీ నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

ఘనంగా బండి పరుశురామ్ జన్మదిన వేడుకలు

బండి పరుశురామ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 10 ప్రభాతవార్త

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బండి పరుశురామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్క రించి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లా యప్ప, బిసి సెల్ పార్లమెంట్ బండి పరుశురామ్, బిసి సెల్ బెస్త నారాయణస్వామి, తలారి తిప్పన్న, రంగస్వామి, దండు ప్రకాష్, దండు సతీ ష్ రాయల్, ఆకులేడు పవన్, సుంకన్న, సోము తదితరులు పాల్గొన్నారు.

6 మంది బైండోవర్

తహశీల్దార్ వద్ద బైండోవర్ చేయిస్తున్న దృశ్యం

యల్లనూరు, జనవరి 10 ప్రభాతవార్త

యల్లనూరు మండల వ్యాప్తంగా 6 మంది రౌడీషీటర్లు, బెల్ట్‌షాపు వ్యక్తులను బుధవారం బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహ శీల్దార్ సుమతి వద్ద వారిని బైండో వర్ చేయించినట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గుల పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని పట్టణంలోని అంబాభవాని దేవాలయం ఆవరణలో బుధవారం నూతన మహిళా మండలి పాలక వర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల ను నిర్వహించారు. ఇందులో సీని యర్, జూనియర్స్‌గా రెండు టీము లను విభజించారు. ఈ పోటీల్లో 18 మంది మహిళలు పాల్గొని రకరకాల ముగ్గులను వేశారు. ఇందులో గెలుపొందిన వారికి తెలంగాణ స్వకుల సాలె సమాజ్ అధ్యక్షులు కామ్లె రాంలింగేశ్వర్, ఆయన సతీమణి అరుణలు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి స్వకుల సాలె సమాజ్ అధ్యక్షులు కాంబ్లె నాగేష్, తాడిపత్రి సమాజ్ అధ్యక్షులు చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు మంజులవాణి, సెక్రటరీ కేందోలే శారద, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమమే జగనన్న ధ్యేయం
- కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

ప్రతి ఇంటా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ధ్యేయమని యువనాయకులు కేతి రెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నా రు. పట్టణంలోని 34వవార్డులో బుధ వారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసు లను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసు కున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నిక ల్లో మరోమారు వైసిపి పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

నివాళులు అర్పిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

యాడికి, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని కేశవరాయునిపేట గ్రామానికి చెందిన వైసిపి నాయ కులు చలమారెడ్డి భార్య విజయలక్ష్మి అనారోగ్యం కారణంగా మృతి చెం దారు. దీంతో విషయం తెలుసు కు న్న యువనాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి బుధవారం గ్రామా నికి చేరుకుని విజయలక్ష్మి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

మాలదారులకు భిక్ష

మాలదారనులకు భిక్ష వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయంరోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం లో అయ్యప్పస్వామి, శివమాల దారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న భిక్ష కార్యక్రమం బుధవారం 39వ రోజుకు చేరుకుంది. కార్తీకమాసం పురస్కరించుకుని శివమాల, అయ్య ప్పస్వామి మాల ధరించిన మాల దారులకు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏటా భిక్ష కార్యక్రమం కొనసాగు తోంది. ఈ భిక్ష కార్యక్రమంలో పెద్దఎత్తున మాలదారులు పాల్గొన్నారు.

న్యూ వికాస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

యాడికి,
జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని న్యూ వికాస్ పాఠశాలలో బుధవారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ సంక్రాంతి పర్వదిన విశేషాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం రంగవల్లుల పోటీలు, హరిదాసు వేషదారణ, భోగిపళ్లతో విద్యార్థులకు ఆశీర్వాదాలు, సోదెమ్మ పాత్రదారణ, భోగిమంటలు, తదితర పోటీలు నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలతో విద్యార్థులు ధరించిన వేషదారణ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శన ఆద్యంతం ఉత్తేజభరితంగా సాగాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. సం క్రాంతి అంటే గాలిపటాలు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, హరిదాసు, గంగిరెద్దులు తదితర అంశాలు గుర్తుకొస్తాయని కరస్పాండెంట్ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రీనివాసులు, రాజా, డ్రైవర్ రాముడు, ఉపాధ్యాయులు అనిత, గీత, రమాదేవి, సునీత, జాహ్నవి, మనీషా, రాజా, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

తాడిపత్రిఅర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

పట్టణంలోని పోరాటకాలనీలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశంలోని పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ఓబుళదేవరచెరువు, జనవరి 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని సున్నంపల్లి రోడ్డు వద్ద బుధవారం ఉదయం కర్నాటక మద్యం తీసుకువెళుతున్న తిప్పన్న అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్సై వెల్లడించిన వివరాలు ఇలా..... అక్రమంగా కర్నాటక మద్యం తీసుకువెళుతున్నట్లు వచ్చిన సమాచారంతో సిబ్బందితో వెళ్లి సున్నంపల్లి రోడ్డు వద్ద సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. కాగా సున్నంపల్లి గ్రామానికి చెందిన తిప్పన్న అనే వ్యక్తి ఒక బాక్సు కర్నాటక మద్యం 90 మిల్లీల సామర్థ్యం గల 96 టెట్రా ప్యాకెట్లు తీసుకువెళుతూ పట్టబడ్డాడన్నారు. సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు నోటీసులు

సెంటర్‌కు అంటించిన నోటీసులు

ఓబుళదేవరచెరువు, జనవరి 10, ప్రభాతవార్త : 30 రోజులుగా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అంగన్వాడీల సేవలను అత్యవసర సేవలుగా పరిగణిస్తూ జీవో నెం 2ను జారీ చేసి ఎస్మాను ప్రయోగించింది. అయినా అంగన్వాడీలు పట్టసడలించకుండా బుధవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగించారు. ఒ వైపు అంగన్‌వాడీలు సమ్మె కొనసాగిస్తుండా ప్రభుత్వ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను షోకాజ్ నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ....ప్రభుత్వం నోటీసుల పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు గురిచేసినా సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మరియు సిఐటియు నాయకులు శ్రీరాములు, కుళ్లాయప్ప, ఆశీర్వాదమ్మ, రంగమ్మ, మణిమాల, ఆదిలక్ష్మి, పద్మ తదితరులు స్పష్టం చేశారు.

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

అంత్యక్రియల్లో పాల్గొన్న మృతుని పెద్దకుమార్తె

యాడికి, జనవరి 10 ప్రభాతవార్త

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లిలో బుధ వారం యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహిం చినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలిపారు. గొర్విమాని పల్లిలో నివసిస్తున్న వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల్లో ఇద్దరు కుమార్తెలు మాత్రమే వుండడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని అంత్యక్రియల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. దీంతో ఫౌండేషన్ సభ్యులు మృతుని పెద్దకుమార్తె సుమలత సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజలు మూఢనమ్మకాలు వీడాలని, సమాజంలో తమతో పాటు కలిసి మెలిసిన వ్యక్తి మృతి చెందితే అంటూ ముట్టూ వుంటుందని ఆపోహ పడడం ఓ పెద్ద మూఢనమ్మకమని ఈ సందర్భంగా బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి ఫౌండేషన్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, చందగాని దృవనారాయణ, మెటికల చెన్నయ్య, బడిగించల వేణు, సాకరే శంకరప్ప, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి), తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,PALLIGUDAM JALAL SUBIYA AFREEN (OLD NAME) D/O PALLIGUDAM JALAL MOHAMMED JAVEED, H.NO-1-1-8-F-3, ABADPET, HINDUPUR, S.S DT CHANGING MY NAME FROM PALLIGUDAM JALAL SUBIYA AFREEN (OLD NAME) TO **PALLIGUDAM JAVEED SUBIYA AFREEN** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **PALLIGUDAM JAVEED SUBIYA AFREEN** (NEW NAME) FOR ALL PURPOSES.

135 గ్రామాలకు 100 సంవత్సరాల మన్నిక గల రోడ్డు నిర్మించాం
- కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి

నూతన తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

నంబులపూలకుంట, జనవరి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కదిరి– రాయచోటీ రోడ్డు నుండి పెదరాంపల్లి వరకు రూ. 2.92 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించి తారు రోడ్డును బుధవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా 135 గ్రామాలకు రోడ్డు సౌకర్యాలను కల్పించామన్నారు. 100 సంవత్సరాల మన్నికతో 30 సంవత్సరాలలో వేయనటువంటి రోడ్లను పల్లెలకు వేసి చూపించామన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నన్ని రోజులు ఎక్కడా కూడా మట్టిని కూడా వేసిన దాఖలాలు లేవన్నారు. అంతేకాకుండా జన్మభూమి కమిటీలు అంటూ జనాలను పిక్కుతినే కార్యక్రమాలు చేశారనీ, ఈనాడు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నిటికి స్వస్తి చెబుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా నేడు ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాము, కన్వీనర్ కొత్తరంగా రెడ్డి, సర్పంచ్ రాధ, ఎంపిటిసిలు తిమ్మారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ భయారెడ్డి, కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు మరియు వైసిపి నాయకులు, ఆదిరెడ్డి, గోవిందునాయక్, అల్లాబకష్, వెంకటేష్, రాఘవయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

2024 వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ వినోద్

తనకల్లు, జనవరి 10, ప్రభాతవార్త:

జాతీయ తెలుగు దిన పత్రిక వార్త 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణంలో ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ వినోద్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ వినోద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వార్త దినపత్రిక వారధిగా నిలుస్తోందన్నారు. వార్త యాజమాన్యానికి, జర్నలిస్టులకు ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ వినోద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధిక్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నా అనుభవంలో ఉన్న నా భూమికి నాకు పట్టా పాస్‌పుస్తకం ఇవ్వండి

తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న నరసింహులు

నేడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు
- వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం

మల్లెల జయరాం

ఓబుళదేవరచెరువు, జనవరి 10, ప్రభాతవార్త : స్థానిక వడ్డెర సంఘం కార్యాలయంలో నేడు(గురువారం) స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. వడ్డె ఓబన్న 1816 జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారన్నారు. ఆకాలంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా ఆధీనంలో ఉన్న భారతదేశంలో రేనాటి పాలేగాళ్లకు మరియు ఈస్ట్ ఇండియా కంపెనీలో రేనాడు అని పిలిచేవారికి భత్యం విషయంలో ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. భయం ఎరుగని వడ్డెర ముద్దబిడ్డ ఓబన్న ఇతర సంచార జాతులతో కూడిన సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెంట్టించడంలో ముఖ్యపాత్ర పోషించాడన్నారు. ఈ పోరాటంలో సర్వ సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత ప్రాతను చరిత్రలో తుక్కువ చేయడం జరిగిందన్నారు. కనీసం ఇప్పటి నుండి అయినా స్వాతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగిన గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కనుక వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు వడ్డెర సోదరులు వేలాది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తనకల్లు, జనవరి 10, ప్రభాతవార్త:

నా అనుభవంలో ఉన్న నా భూమికి పట్టా పాసు పుస్తకం ఇవ్వడంటూ మండల పరిధిలోని బాలసముద్రం గ్రామానికి చెందిన పులికింటి నరసింహులు తనకల్లు మండల కేం ద్రంలోని స్థానకి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ' నా అనుభవంలో ఉన్న నా భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వా లంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులికింటి నరసింహులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా కూడా ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని, కనీసం కారణం కూడా చెప్పడం లేదన్నారు. మా పెద్దల నుండి సంక్రమించిన పట్టా భూమి పాసు పుస్తకం మంజూరు చేయడానికి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రికార్డులను పరిశీలించి నాకు పాసు పుస్తకం మంజూరు చేస్తారనీ కోరుటుంటూ ఆవేధన వ్యక్తం చేయడం జరిగింది.

వచ్చే ఎన్నికల్లో రెండు సీట్లల్లో పోటీ చేస్తాం.... కాపు

రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో రాయదుర్గం మరియు కళ్యాణదుర్గం స్థానాల నుండి ఎన్నికల్లో పోటీ చేయడం తథ్యమని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి తాను పోటీలో ఉంటానని, రాయదుర్గం స్థానం నుండి తన కుటుంబ సభ్యులు కానీ, లేదా తన అనుచరులు కానీ పోటీలో నిలవడం ఖాయమన్నారు. తాను మోదట్లో కాంగ్రెస్‌పార్టీ తరుపున రాజకీయాల్లోకి వచ్చినా వైయస్ మరణానంతరం జగన్‌స్థాపించిన వైయస్ ఆర్‌సిపిలోకి చేరి ఎమ్మెల్యే పధవిని సైతం వదులుకున్నాని పేర్కొన్నారు. జగన్ నిర్వహించిన పాదయాత్రలో ప్రారంభం నుండి చవరి వరకు తన కుటుంబం ఆయన వెంట నడిచి తన అభిమానాన్ని చాటుకున్నామని స్పష్టం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా రాయదుర్గం నుండి గెలుపొంది ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ అభివృధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావలి, గడపగడపకు కార్యక్రమాలపై రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని తిరిగి ప్రజలకు వివరించి మళ్లీ జగన్నే సీఎం చేయాలని పిలుపు నిచ్చినట్లు తెలిపారు. మొదటి నుండి వైయస్ కుటుంబానికి విధేయుడిగా ఉన్న తమకు ప్రస్తుత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా మోండి చేయిచూపించడం భాదించిందన్నారు. వైసిపితో తెగిదింపులు చేసుకుని రాయదుర్గం, కళ్యాణదుర్గం స్థానాల నుండి పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. సిడబ్ల్యుసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నామని, ఇది వరకే రఘువీరా సొంత ఊర్లో దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినందున అప్పుడు వెళ్లలేక పోయ్యానని అందు కే రఘువీరాను కలిసి అభినం దించినట్లు తెలిపారు. ప్రస్తుత టిడిపి అధ్యక్షులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులతో తనకు వ్యక్తిగత కక్షలు లేవని కేవలం రాజకీయ ప్రత్యర్థిగానే ఆరోప ణలు చేసినట్లు తెలిపారు. తాను వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేయాలా, ఏదైనా పార్టీ పర ంగా పోటీ చేయా లనేది తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏదైనా పార్టీ తమను ఆహ్వానిస్తే ఆలోచిస్తామన్నారు. తన రాజకీయ జీవితంలో తనకు వెన్నంటి ఉండి ఆహర్నిషలు తనకు సహకరించిన అభిమానులు, కార్యకర్తలకు వెన్నంటి ఉంటానని పేర్కొన్నారు. తాను రాజకీయాలకు రాక ముందు నుండే తన సొంత నియోజకవర్గమైన కళ్యాణ దుర్గం నుండి పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలన్నది తన ఆశఅని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను బందువులు, అభిమానులు, అనుచరులు ఉన్నారని, వారందరి పిలు పుమేరకే తాను కళ్యాణదుర్గం నుండి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శీన, డిష్‌గోవిందు, వన్నూరప్ప, ఎన్‌టి సిద్దప్ప, పాల శ్రీనివాసులు, గురుమాల్ శీన, బిటిపి గోవిందు, వంశీ, ముస్తాక్, మాధవరెడ్డి, జడ్పిటిసి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి.

రాయదుర్గం టిడిపికి గుండెకాయ.... కాలవ ప్రకటన

రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీకి గుండెకాయ లాంటిదని, ఎల్లప్పుడూ అండగా నిలబడిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పలువురు యువకులను ఆయన తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వెంకటస్వామి నాయుడు ఆధ్వర్యంలో 40మంది యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీకి 15వేల మెజారిటి తగ్గకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2014-19 మధ్యకాలంలో తాను రాయదుర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించా లన్నారు. పట్టణ రూపు రేఖలు మార్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇక్కడి ప్రజల పాతికేళ్ల కలను పట్టణ రహదారి విస్తరణ ద్వారా నెరవేర్చా మని గుర్తు చేశారు. వైసిపి పాలనలో ముఖ్యంగా రాయ దుర్గంలో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేక పోతున్నారన్నారు. తన హయాంలో రాయదుర్గంలో శాంతి భద్రతలు అదుపులో ఉండేవని గుర్తు చేశారు. సంఘ విద్రోహ శక్తులను, దందాలకు పాల్పడేవారిని తానేప్పుడూ ప్రోత్సహించలేదన్నారు. టిడిపి హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలంటే మళ్లీ తాను గెలవా లని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంతి, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు కడ్డిపూడి మహబూబ్‌బాషా, ఇనాయత్ బాషా, కొండాపురం శ్రీనివాసులు, శ్రీరాములు, కోదండ, ఆనంద్, అనిల్ సింగ్, జయాపుత్ర, కొలిమి జయన్న, బాష, శివనంద, లక్ష్మినారా యణ, వి.తిప్పేస్వామి, శ్రీధర్, చౌడప్ప, రాము, ఇషార్, లేపాక్షి, నాగ, ఆనంద్, రామంజి, గోవింద, పెద్దన్న, సంజీవ, మల్లేష్, బాబా, నాగరాజు, నాగేంద్ర, భీమన్న, శీనా, వి.మహేష్, హేమంత, ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

బిసిలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ టిడిపి
- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారథి

పెనుకొండ, జనవరి 10 ప్రభాతవార్త

బిసిలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. బుధవారం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు క ఉంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో జయ హో బిసి చైతన్య రథాలను బికె, గుండుమల తిప్పేస్వామి, పరిశ్రల కులనరసింహులు యాదవ్‌లు జెండా ఊపి ప్రారం భించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ.. మొట్టమొదట రిజర్వేషన్లు తీసుకొ చ్చిన ఘనత నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. రిజర్వేషన్లను పెంచి పదవుల్ని ఇచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడి దన్నారు. కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి సబ్సిడి రుణాలిచ్చి బిసిల అభివృద్ధికి కృషి చేశారన్నారు. వైస్‌ఆర్‌ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లు, నీరుగార్చిన ద్రోహి జగన్‌మో హన్‌రెడ్డి అని ఆయన మండి పడ్డారు. బిసిలందరూ ఏకతాటిపై ఉంటూ వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి అండగా ఉండాలన్నారు. నారా చంద్ర బాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని పేర్కొ న్నారు. అన్ని వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కురుబ సాధికార కన్వీనర్ గంగలకుంట రమణ, కుమ్మర శాలివాహన కన్వీ నర్ పోతులయ్య, వక్కలిగల కన్వినర్ పాండురంగప్ప, అన్ని బిసి కులాల రాష్ట్ర టిడిపి సాధికార సమితి, డైరెక్టర్లు, అన్ని బిసి కు లాల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

జయహో బిసి చైతన్య రథాలను ప్రారంభిస్తున్న దృశ్యం

అభివృద్ధిఅనేది బ్రహ్మసముద్రంతోనే మొదలు పెడతా -ఎంపి తలారి రంగయ్య
- ఇప్పటివరకు జరిగింది నాతో చెప్పకండి నేనేమి చేయాలో చెప్పండి
- కార్యకర్తకు అవసరమైన సాయం నేనుచేయగలిగితేనే చేస్తా లేదంటే ఎందుకు చేయలేదో వివరిస్తా

బ్రహ్మసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త,

అభివృద్ధిఅనేది బ్రహ్మసముద్రంతోనే మెదలు పెడతానని ఎంపి,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు.సమన్వయకర్తగా భాధ్యతలు అప్పగించిన మెదటిసారి బ్రహ్మసముద్రంకు వచ్చిన రంగయ్యముప్పలకుంట గ్రామంలోని నల్లమ్మదేవిని దర్శించుకొన్న అనంతరం బ్రహ్మసముద్రంకు వచ్చిన రంగయ్యకు మండల కన్వినర్ బనవరాజు,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి నాయకులు,కార్యకర్తలు గజమాలలు వేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.స్థానిక బస్‌స్టాండ్‌లో వున్న వైయస్‌ఆర్,అంబెద్కర్ విగ్రహానికి పూమమాల వేసిన అనంతరం కార్యకర్తలతోకలిసి సీయం జగన్ అడుదాం మన ఆంధ్రా అటలు కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి పోటీలను క్రికెట్ అడి ప్రారంభించారు .

అనంతరం సర్పంచ్ పూజ డ్రిప్ ప్యాక్టరీలో కార్యకర్తల అత్మీయసమావేశంకు హాజరై కార్యక్రమంలో మాట్లాడుతూ ఇప్పటివరకు ఇక్కడ ఏమి జరిగిందో నాతో కార్యకర్తలు చెప్పనవసరంలేదని ఇప్పటినుండి నేను ఇక్కడచేయాల్సి అభివృద్ధిని మాత్రమే నాతో కార్యకర్తలు పంచుకోవాలని అన్నారు.మండలంలో ఎఒక్క రోడ్డుకూడా గుంతల మయంగావుండకుండా ప్రతి రోడ్డును వేయిస్తానని అన్నారు ముఖ్యంగా కన్నేపల్లి రోడ్డు అధ్వానంగావుందని సాధ్యమైనంత త్వరగా తారురోడ్డు వేయిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బ్రహ్మసముద్రంకు జీవ నాడి అయిన బీటీపికి సాగునీరు అందిస్తే బంగారం తప్పా ప్రతిఒక్కటి పండించగల శక్తి ఇక్కడి రైతులకువుందని అన్నారు. పోలేపల్లి మాజి ఎంపి టీసి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలన వైసీపి పార్టీ పట్టించుకొవడంలేదన్న విమర్శలు కార్యకర్తల్లో వుందని ఇప్పటికైనా కార్యకర్తలను పట్టించుకోవాలని తెలియ జేశారు. భైరసముద్రం లక్ష్మన్న మాట్లాడు తూ ఎంపిగా సాయంకోసం వెళ్ళి ప్రతిఒక్కరిని మెదట కదువునిండా తిన్నతరు వాత వారిసమస్యలను తీర్చిపంపే తలారి రంగయ్య మన కళ్యాణ దుర్గంకు సమన్వయకర్తగా నియమించడం మనఅందరం సంతోషించదగ్గ విషయం అని అన్నారు.అనంతరం పంఛాయితీల వారిగా కార్యకర్తలను పలకరించి వారిసమస్యలను తెలుసుకొన్నారు.తలారి రంగయ్య గ్రాంథాలయంను సందర్శించి శిథిలావస్థలోవున్న భవనాన్ని పరిశీలించారు నూతన గ్రంథాలయ నిర్మాణం కోరకు కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగావున్న సర్పంచ్‌లు,ఎంపిటీసీలు,ముఖ్య నాయకులు,డీలర్‌లు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అడుదాం ఆంధ్రాలో క్రికేట్ అడుతున్న దృశ్యం

వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటి అయిన జెసి పవన్‌రెడ్డి

అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో

.రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా మాజీ ఎంపి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన నీటి వాటాల గురించి రాయలసీమ జిల్లాల్లో ఐటి రంగ అభివృద్ధికి సంబంధించి తో డ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి చెందనున్నాయని ఆయన తెలిపారు.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న జేసి పవన్‌రెడ్డి

ఎస్కేయూ రిజిస్ట్రార్‌కు ఘన సన్మానం

అనంతపురం అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.వి.లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా వర్సిటీలో పనిచేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్ ఆధ్వర్యంలో బుధవారం పరిపాలన భవనంలో ఘనంగా సన్మానించినట్లు కన్వీనర్ సయ్యద్ ఉసేని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్స్, రమ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శివారెడ్డి, వీరరాజు, గోపాల్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తన్నీరునాగేంద్ర, నానీల నాగేంద్ర, జగదీష్, జమ్మన్న సాకేరాజు, అదిశేఖర్‌రెడ్డి, శీన, కరుణాకర్, దస్తగిరి తో పా టు వర్సిటీ లోని అన్ని విభాగాల నుంచి కూడా పా ల్గొన్నట్లు ఆ యన తెలి పారు.

అనంత రూరల్ మండలానికి రెగ్యులర్ ఈఓఆర్డిని ఎప్పుడు నియమిస్తారో
రెగ్యులర్ ఈఓఆర్డ్ లేక అటు అధికారులు ఇటు పాలకులు సతమతం - మండలానికి జిల్లా అధికారులు రెగ్యులర్ ఈఓఆర్డ్‌ని కేటాయిస్తారా,,లేక ఇన్‌చార్జ్‌తోనే కాలం గడుపుతారో వేచిచూడాలి

అనంతపురం రూరల్,జనవరి 10 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో గల 63 మండలాలో ఒకటైన అనంత రూరల్ మండలం అన్ని మండలలాకంటే పెద్ద మం డలంతో పాటు ఈ మండలానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రతినిత్యం వహించడం జరుగుతున్నఈ మండల పరిషత్ కార్యాయానికి మాత్రం రెగ్యులర్ ఈఓఆర్డ్‌ని నియమించడంలోజిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తోరెగ్యులర్ ఈఓఆర్డ్ లేక అటు కార్యాలయ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు,ఇటు ప్రజాప్రతినిధులు సతమతం అవడం జరుగుతుంది.గత నాలుగు నెలలుగా ఈ మండలానికి ఇన్‌చార్జ్ ఈఓఆర్డ్‌ని నియమించడం జరిగింది తప్ప జిల్లా అధికారులు రెగ్యులర్ ఈఓఆర్డ్‌ని మాత్రం నియమించడంలోజిల్లా అధికారులు ఎందుకు చోరవ చూపడంలేదో అర్థం కావడంలేదని పలుపురు నాయకులు,ప్రజలు వాపోవడం జరుగుతుంది. ఈ మండలానికి రావడానికి ఏ అధికారి మొగ్గు చూపడంలేద అనే సందేహం కలుగుతుందని నాయకులు వాపోవడం జరుగు తుంది ఎందుకు అంటే ఇక్కడకు వచ్చే అధికారి ఇద్దరు ఎమ్మెల్యే పరిధీలో పని చేయాలసి వస్తుంది ఒక ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉంటే మరోక్క ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉండాలిఇద్దరు ఎమ్మెల్యేలకు అనుకులంగా ఉంటుసర్దుకుపోయే మనస్సు ఉన్న అధికారి అయి తేనే ఇక్కడ పనిచేయ గలడు అనే ప్రచారం కుడా జరుగుతుంది.అంతే కాక ఇక్కడ 25 గ్రామ పంచాయి తీలు 25 మంది సర్పంచులు,36 మంది ఎంపిటిసిలు కలిగిన అతి పెద్ద మండలం అయిన ఈ మండలానికి మాత్రం రెగ్యులర్ ఈఓఆర్డ్‌ని నియ మించకుండాజిల్లా అధికారులు గత నాలుగు నెలలుగా ఇన్‌చార్జ్ ఈఓఆర్డ్‌తోనే కాలం సాగించడంతో అటు కార్యాలయ సిబ్బంది, మండల అధి కారులు, ప్రజాప్రతినిధులు ఇంక ఎంత కాలం ఇలాగే ఇన్‌చార్జ్ అధికారి కింద పని చేయాలసి వస్తుందా లేక రెగ్యులర్ ఈఓఆర్డ్ కింద పనిచేసే భాగ్యం కలుగుతుందో లేదో అనే సతమతం అవుతుట్లు సమాచారం. ?ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలానికిరెగ్యులర్ ఈఓఆర్డ్‌ను నియమిస్తారో లేక ఇన్‌చార్జ్‌తోనే కాలం గడుపుతారో వేచిచూడాలి.

రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయము

జనవరి 14, 15 తేదీల్లో జీ తెలుగు పండగంటే ఇట్లా ఉండాలా
బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు

అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో

వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా ఉండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజశేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యారాగం సీరియల్ నటీనటులు, గాయనీ గాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్స్ కిడ్స్ రాజశేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురి చేయడం ఖాయం. ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్ టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా, వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్సు లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోవ డానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్యభరితమైన రీతిలో ఎప్పటికీ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకు వచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు, ఆ సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా మును పెన్నడూ లేని విధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారు చేసిన అతి పెద్ద థాలీని తయారు చేసింది. రకంకాల ప్రాంతాలకు చెందిన స్వీట్లు, పిండి వంటలు, పచ్చళ్లు, పొడులు, కూరలు, ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహార పదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలా అతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్ట తను చాటారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్‌గా వ్యవ హరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. సలార్ సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకల్లో హనుమాన్ చిత్ర బృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరిం చనుంది. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవు తున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు, మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అంది స్తున్న ఈ ప్రత్యేక కార్యక్ర మాలని పండుగ వేళ మీరూ విస్ కాకండి.

జీ తెలుగులో ప్రసారమయ్యే సంక్రాంతి సంబరాలు

.రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాటమయ్య ఎంపిక

అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో

రాజమండ్రిలో జనవరి 8, 9 తేదీల్లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహా సభల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనంతపురంకు చెందిన కాటమయ్యను ఎన్నుకున్నారు. 1983 సంవత్సరంలో సిపిఐ అనుబంధ అఖిల భారత యువజన సమాఖ్యలో చేరిన తాను యువజన సమాఖ్యలో జిల్లా సహాయ కార్యదర్శిలు, అనంతపురం బుక్కరాయ సముద్రం మండలాల సిపిఐ కార్యదర్శిగాను, అనంతపురం తాలూకా సిపిఐ కార్యదర్శిగాను పని చేసే అన్నారు. ఆ తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగాను, అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగాను, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగాను, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగాను గతంలో పని చేసినట్లు కాట మయ్య వివరించారు. 40 సంవత్సరాల నుంచి సిపిఐ లోను అనుబంధ ప్రజా సంఘాలలో పని చేయడం నాకు చాలా సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ మహా సభలలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భవి ష్యత్తులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేస్తానని కాటమయ్య వెల్లడించారు.

కాటమయ్య

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరిక్షలు

బుక్కరాయసముద్రం జనవరి 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియన్ కార్యక్రమం ద్వారా వైద్యాదికారి ఇందిర ప్రియదర్శిని ఆధ్వర్యంలో గర్భవతులకు వైద్య పరిక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 65 మంది గర్భ వతులకు వైద్యపరిక్షలు నిర్వహిం చారు. అనంతరం వారు మాట్ల డుతూ ప్రసవ సమయానికి ప్రతి గర్భవతి ఆసుపత్రికి వెళ్ళాలని సూసించారు.గర్భవతులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరిక్షలు చేయించుకో వాల న్నారు.రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూసించారు.ఈ కార్యక్రమంలో వైద్యపరిక్షలకు వచ్చిన గర్భవతులకు భీమిరెడ్డి బాలనాగిరెడ్డి భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి తోపాటు మెహన్‌బాబు సామాజిక ఆరోగ్య అధికారి, వైద్యసిబ్బంది పర్వీన్, బాలోబిలేసు, శ్రీదేవి, తోపాటు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం చేస్తున్న వైధ్యాబికారులు

గ్రంధాలయ వార్షిక తనిఖీ చేసిన సంస్థ కార్యదర్శి

బుక్కరాయసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం గ్రంధాలయం ను జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శ రమా బుధవారం తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో గ్రంధాలయం శాఖ సంబందించి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్ల డుతూ చదువరులకు అవసరమైన పుస్తకాలు రీడర్స్ డిమాండ్‌ఆ్వరా తెప్పించ వలసినదిగా ఆదేశించారు. చదువరులకు కథలు,ప్రతికలు,జీవితచరిత్రలు,వైజ్ఞానిక విశేషాలు తోపాటు విద్యార్థులకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంటసేపు గ్రంధాలయం రావడం అలవాటు చేసు కోవాలన్నారు.గ్రంధాలయాలు విజ్ఞానానికి ఎంతో తోడ్పడుతా యన్నా రు.అదేవిధంగా పంచాయితీల నుంచి గ్రంధాలయ పన్ను వసూలు చేయవలసిందిగా శాఖ అధికారి విజయభాస్కర్‌ను ఆదేశించారు.

I రికార్డులను పరిశీలిస్తున్న సంస్థ కార్యదర్శి రమా

75 ఏళ్ల వృద్ధునికి మూత్రనాళ క్యాన్సర్ లాప్రోస్కోపిక్
- సర్జరీ నిర్వహించిన కిమ్స్ సవేరా వైద్యులు

అనంతపురం సిటీ, జనవరి 10 ప్రభాతవార్త

- అత్యంత అరుదుగా లక్ష మందిలో ఇద్దరికి వచ్చే మూత్ర నాళ క్యాన్సర్ బాధితునికి కిమ్స్ సవేరా వైద్యులు విజయవంతంగా లాప్రోస్కోపిక్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. కిమ్స్ సవేరా సీనియర్ కన్సల్టెంట్ రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఎనస్తీసియా విభాగాధిపతి డా.రవి శంకర్ బృందం అరుదైన శస్త్ర చికిత్సను అందించారు. డాక్టర్ దుర్గా ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు క్యాన్సర్ వచ్చిన 75 ఏళ్ల వృద్ధుడికి సిఎడి లాంటి సమస్యలు ఉన్నప్పటికీ లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహించి కణితిని తొలగించడం జరిగిందన్నారు.

నెల రోజుల నుంచి మూత్రంలో రక్తం పోవడం, 15 రోజులుగా కుడివైపు నడుమునొప్పితో బరువు తగ్గడం వంటి సమస్యలతో ఆసుపత్రిలో చికిత్సలు పొంది కిమ్స్ సవేరాకు చేరారన్నారు. మూత్ర నాళంలో 8.5 సెంటీమీటర్ల కణతి ఉండటంతో మూత్ర పిండంలోకి విస్తరి ంచి రక్తంతో నిండి ఉండన్నారు. ఇంతటి సమస్యా త్మక మైన కేసులకు 3 గంటల పాటు శస్త్ర చికిత్స నిర్వహించి విజయ వంతంగా ఆపరేషన్ పూర్తి చేయ డం జరిగిందన్నారు. గతంలో ఇలాంటి వైద్య సేవలు మహా నగరాల్లో మాత్రమే నిర్వహించే వారని తొలిసారిగా అనం తపు రం కిమ్స్ సవేరా ఆసు పత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

చికిత్స పొందిన వ్యక్